క్లుప్తంగా

చిన్నారులకు స్వర్ణ ప్రాశన



జనగామ: జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డులోని వేద పంచకర్మ వెల్‌నెస్ సెంటర్‌లో డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు ఉచితంగా స్వర్ణ ప్రాశన వేశారు. అనంతరం డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ నెల ఉచితంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. స్వర్ణ ప్రాశనతో పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగడం, కండరాల పటిష్టత, మెదడు పనితీరు మెరుగు పడడంతో పాటు అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయన్నారు. వేద సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్‌ఎస్వీ నాయకులు శుక్రవారం ఘన్‌పూర్‌లో ఎంఈఓ కొమురయ్యకు వినతిపత్రాన్ని అందించారు. అనీల్, అజయ్, గుండె రంజిత్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండి నేరాలకు దూరంగా ఉండాలని సీఐ జానకిరామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భూమి సెటిల్మెంట్లు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. సత్ప్రవర్తన కలిగి ఉన్న వారిని విచారణ చేసి రౌడీషీట్స్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సై దూలం పవన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల తరలింపు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో వివాదాస్పదంగా మారిన జీలుగ విత్తనాలను వరంగల్‌కు తరలించినట్లు మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రైతులకు సబ్సిడీపై అందించాల్సిన జీలుగ విత్తనాలు పక్కదారి పట్టడంతో ఆగ్రోస్ కేంద్రంలో ఉన్న 22 బ్యాగుల జీలుగ విత్తనాలను జిల్లా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు టీఎస్‌ఎస్‌డీసీ వరంగల్‌కు ఆటోలో తరలించామన్నారు. జీలుగ విత్తనాలు అక్రమ తరలింపు వ్యవహారంపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎంఆర్‌ఐ మెర్గోజు వంశీకృష్ణ, పీఏసీఎస్ సీఈఓ కాశ బాలస్వామి, సిబ్బంది ఉన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి చేయూతనివ్వాలి

కొడకండ్ల: ఎన్ని అడ్డంకులున్నా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా మందుకు సాగుతూ హామీలను నేరవేరుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా చేయూతనివ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. శుక్రవారం పెద్దబాయితండా, బోడోనికుంట తండా, గిర్నితండాలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, సాయికృష్ణ, నాగరాజు, రవిందర్ పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్ట్

దిల్వాపూర్/బచ్చన్నపేట/రఘునాథపల్లి: సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ఎదుట శుక్రవారం తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా పలు గ్రామాలకు చెందిన జీపీ సిబ్బంది, సీఐటీయూ నాయకులను శుక్రవారం తెల్లవారు జామున పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జీడీ ఆనందం, కాళ్ల ప్రభాకర్, తేలుకంటి మురళి, కొమురెల్లి శ్రీనివాస్, టేకులపల్లి రాజు, ఎండి. అన్వర్, గొల్లపల్లి బాబుగౌడ్, రాజేష్, సత్యనారాయణ, భిక్షపతి, ప్రభాకర్, సీఐటీయూ నాయకులు కొడెపాక యాకయ్య, రాజేంద్రప్రసాద్, లాజర్, రాజు తదితరులు ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..

- పాఠశాలను పట్టించుకోని విద్యాశాఖ
- భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు, సిబ్బంది
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా



శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు, ఇన్‌సెట్‌లో (ఇరిగిపోయిన రేకులు)

నర్మెట: మండలకేంద్రంలో ఏడున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన (అప్పట్లో ప్రాథమిక పాఠశాల) రేకుల తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పాఠశాల ఆవరణ మధ్యలో అప్పట్లో ఈ గదుల నిర్మాణం చేపట్టగా, క్రమంగా అవి శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మారాయి. కాగా, ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన క్రమంలో అవసరాలకు అనుగుణంగా నూతన తరగతి గదులను నిర్మిస్తూ వచ్చారు. దీంతో రేకుల గదులు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడి విద్యార్థులు, సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనికి తోడు ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పాటు పందులు కుక్కలు, విషపురుగులకు ఆవాసంగా మారాయి. పలుమార్లు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించాలని విద్యార్థులు, సిబ్బంది కోరుతున్నారు.

భయంగా ఉంది..



గదులు ఎప్పుడు కూలిపోతాయో తెలియదు.. అందులోంచి పాములు వస్తున్నాయి. రేకుల గదులు పాఠశాల ఆవరణలో మధ్యలో ఉన్నాయి. బయట ప్రేయర్ చేయాలన్నా, ఆటలు ఆడాలన్నా భయంగా ఉంది. వెంటనే తొలగించాలి.

- వి. శ్రావణి, విద్యార్థిని, 9వ తరగతి

మందుబాబులకు అడ్డాగా..



ఉపయోగంలో లేని తరగతి గదులకు తలుపు కూడా లేకపోవడంతో మందు బాబులకు అడ్డాగా మారాయి. వర్షాలు కురిస్తే ఎప్పుడు కూలిపోతాయో తెలియదు. పాడుబడిన గదులు భయాన్ని కలిగిస్తున్నాయి. శిథిలావస్థకు చేరుకున్న గదులను తొలగిస్తే ఆట స్థలం కూడా పెరుగుతుంది.

- ఇ.మనోజ్, విద్యార్థి, 9వ తరగతి

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం...



శిథిలమైన ఐదు తరగతి గదులను తొలగించాలని కోరుతూ జిల్లా కార్యనిర్వాహణాధికారికి గత ఏడాది సెప్టెంబర్‌లో దరఖాస్తు చేశాం. తిరిగి గత అక్టోబర్‌లో అమ్మ ఆదర్శకమిటీ, జీపీ కార్యాలయ తీర్మానం కాపీలను జతపరచి మరొకసారి అధికారులకు దరఖాస్తులు పంపాం. అయినా ఎలాంటి చర్యలు లేవు. ప్రమాదాలు జరగక ముందే తొలగించాలని మరోస కోరుతున్నాం.

- నీలం వేణు, హెచ్‌ఎం

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పాలకుర్తి టౌన్: గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శ్రీశివ పార్వతి మహిళా సంఘంలోని ఇద్దరు సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలకు ఆర్థిక ప్రగతి ఏర్పడుతుందన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే క్యాంటీన్‌లో టిఫిన్ చేసి రుచికరంగా ఉందని తరాల అనిత, అనిత(తోటి కోడళ్లు)లను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల, డీఆర్డీఓ వసంత, ఏపీడీ నూరురద్దీన్, డీపీఎం రాజేందర్, శ్రీనిధి ఆర్‌ఎం నిర్మల, మండల సమాఖ్య అధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మీ, ఐకేపీ ఏపీఎం నరేందర్, సీసీలు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టాలి



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

బచ్చన్నపేట: భూగర్భ జలాల పెంపునకు వర్షపు నీటిని ఒడిసి పట్టాలని ఎస్‌బీఎం డైరెక్టర్ సెంట్రల్ టీం బృందం సభ్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సామూహిక ఇంకుడు గుంతలు, నివాస గృహాల్లోని ఇంకు డు గుంతలు, డంపింగ్ యార్డు షెడ్‌లను పరిశీ లించారు. అలాగే అంగన్ వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల వాడకం, పరిసరాల పరిశుభ్రతపై సర్వే నిర్వహించారు. వారి వెంట ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్, ఈఓ అనిల్‌రాజ్, జీపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆదివాసీలపై హింసాకాండను ఆపాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్



కగార్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్: ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై బీజేపీ ప్రభుత్వం సాగిస్తున్న హింసాకాండను తక్షణమే నిలిపివేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఎం, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల ఆధ్వర్యంలో కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలంటూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండెబోయిన రాజు, నూకల ఐలయ్య, కోత్వాల కుమార్ అధ్యక్షతన గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్బాస్ మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, పార్టీ సీనియర్ నాయకుడు అన్నెబోయిన భిక్షపతి, కుల్లా మోహన్‌రావు, సీపీఎం జిల్లా నాయకులు రాపర్తి సోమయ్య, ఎండి షబానా, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మైదంచెరువుతండా మాజీ ఉపసర్పంచ్ ధరావత్ నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గిరిజనులు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి



సమ్మె నోటీస్ ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కొడకండ్ల: అంగన్‌వాడీ కార్మికుల వ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ నాయకురాలు మహ్మద్ మైమూదాభేగం డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతూ శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయంలో యూడీసీ శరత్‌కు నాయకులతో కలిసి ఆమె సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను రెగ్యూలరైజ్ చేస్తూ కనీస వేతనాలు ఇవ్వాలని, ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరణ చేస్తే సహించబోమని వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీలత, సరిత, మంజుల, వినోద, రామతార, ఉప్పలక్ష్మీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

జఫర్‌గఢ్: పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మహ్మద్ హఫీజ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ. 2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని హనుమకొండలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. అలాగే తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన కొంత ఎల్లయ్యకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 30 వేల చెక్కును శ్రీహరి అందజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ గాదెపాక సుధాకర్‌బాబు తదితరులు ఉన్నారు.

వర్షాలు కురవాలని గిరిజనుల పూజలు



జలబిందెలతో మహిళలు

నర్మెట: వర్షాలు కురవాల వాన దేవుడా..పంటల్లు పండాల వానదేవుడా.. సల్లంగా సూడాలి వానదేవుడా.. మొక్కులు చెల్లిస్తాం వానదేవుడా అంటూ బొమ్మకూర్ శివారు రాళ్లబాయితండా గిరిజన మహిళలు సంప్రదాయ రీతిలో శుక్రవారం ఆట పాటలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కుల దైవం మేరామయాడితో పాటు గ్రామ దేవతలు దుర్గమ్మ, పోచమ్మ, కట్టమైసమ్మ, బొడ్రాయిలకు డప్పుచప్పుల్లతో పాటలు పాడుతూ వెళ్లి కుండలతో నీళ్లు పోసి కొబ్బరి కాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా మహిళలు మాలమ్మ, సక్రమ్మ, కౌసల్య, కళావతి, బుజ్జమ్మ, రుక్కమ్మ, బాలమ్మ, సత్తెమ్మ, లచ్చమ్మ, లాలి, బూలి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

టీఎంయూఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంజిరెడ్డి



ఉద్యమకారుల దీక్ష కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అంజిరెడ్డి, తదితరులు

దేవరుప్పుల : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను సత్వరమే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సామ అంజిరెడ్డి, ప్రముఖ వైద్యుడు కల్నర్ మాచర్ల భిక్షపతి డిమాండ్ చేశారు. జూలై 3, 4, 5 తేదీల్లో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తలపెట్టిన ఉద్యమకారుల దీక్ష కరపత్రాలను శుక్రవారం కడవెండిలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్మారక స్థూపం వద్ద టీఎంయూఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోకన్వీనర్ కాశబోయిన యాకన్న ఆధ్వర్యాన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పాటుపడిన ఉద్యమకారుల్ని గత బీఆర్‌ఎస్ సర్కారు విస్మరిస్తే.. తాము ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారాయని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన మూడు రోజుల దీక్షకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలస సోమయ్య, జిల్లా కన్వీనర్ మూల ప్రభాకర్, రాష్ట్ర కోశాధికారి ఉదయ్, రెహమాన్, భూపతి కొమురయ్య, పెద్ది రమేష్, నల్ల రమేష్, రాజు, రమేష్, నగేష్, సుధాకర్‌రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పరికరాలనే వాడండి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బాలు

నర్మెట: ప్రమాద రహిత సమాజం కోసం అందరూ కలిసి నడవాలని ఎల్‌ఐ భూక్య బాలు అన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా హన్మంతాపూర్ పాఠశాలలో హెచ్‌ఎం శ్యామల అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యుత్ పరికరాలనే వాడాలని, సర్వీస్ వైర్లు రేకులకు తాక కుండా ఉండాలని, బట్టలు ఆరవేసే వైర్లు ఇనుపవి వాడరాదని, విద్యుత్‌ను వృథాచేయరాదని, అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నంబర్ 1912 డయల్ చేయాలని అన్నారు. విద్యుత్ వైర్లు తెగిపడినప్పుడు తాక రాదని, గాలి దుమారంతో వర్షం కురిసినప్పుడు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏఎల్‌ఎం హేమంత్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు భూక్య శివరాం, ఆగయ్య, శ్రీనివాస్, అనిత, స్వప్న, సంగీత, విద్యుత్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేదల ఐక్యతకు అడ్డుగా కుల వ్యవస్థ'

లింగాలఘణపురం: పేదల ఐక్యతకు అడ్డుగా కుల వ్యవస్థ ఉందని, దాన్ని రూపుమాపేందుకు ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. వడచర్లలో కేవీపీఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల రెండో రోజులో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కుల వ్యవస్థతో జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం, శేఖర్, ఉప్పలయ్య, లలిత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

టైలు, బెల్టుల పంపిణీ

రఘునాథపల్లి: కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థి, ప్రస్తుతం కోలుకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కొడగాని మల్లేశం శుక్రవారం టైలు, బెల్టులు అందజేశారు. హెచ్‌ఎం సునీత, రాపోలు రామ్మూర్తి పాల్గొన్నారు.

బుక్స్ అందజేత

చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదివే 8 మంది విద్యార్థులు ఇటీవల ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. కాగా, శుక్రవారం వారికి పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాత ఆర్డీ శర్మ మ్యాథ్స్ రిఫరెన్స్ బుక్‌లు అందజేశారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగుల నర్సింహారెడ్డి గురువారం రాత్రి మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించారు. కొత్తపల్లిలో వారి నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు.

కేజీవీల్స్‌తో రోడ్డుపై వెళ్తే చర్యలు

బచ్చన్నపేట/పాలకుర్తిటౌన్: ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్‌తో బీటీ రోడ్డుపై వెళ్తే జరిమానాతో పాటు చర్యలు తీసుకుంటామని బచ్చన్నపేట, పాలకుర్తి ఎస్సైలు ఎస్‌కే అబ్దుల్ హమీద్, దూలం పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్లలో వారు మాట్లాడారు. కేజీవీల్స్‌తో బీటీ రోడ్డుపై ట్రాక్టర్లు వెళ్తే మొదటి సారి రూ. 5వేలు, రెండో సారి రూ. 20 వేలు, మూడవ సారి పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తూ యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. కేజీవీల్స్‌తో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు.

సంక్షిప్త సమాచారం

బియ్యం సాయం

పాలకుర్తి: మండల కేంద్రలోని ఎడవెల్లి సోంమల్లయ్య(గంపల) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడవెల్లి సోమల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం



రఘునాథపల్లి: ఆయిల్‌పామ్ సాగు ఎంతో లాభదాయకమని మండల ఆయిల్ పామ్ అధికారి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కన్నాయపల్లి గ్రామంలోని నర్సిరెడ్డి వ్యవసాయ భూమిలో రిస్క్ మెంబర్ యాదగిరి ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకునే రైతులు 9100215730లో సంప్రదించాలన్నారు.

హస్తం పార్టీతోనే అన్నదాతలకు భరోసా

దేవరుప్పుల: హస్తం గుర్తు కలిగిన కాంగ్రెస్ పార్టీతోనే అన్నదాతలకు భరోసా పథకాల అమలు ఘనత ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద రైతు ఖాతాల్లోకి రైతు భరోసా జమ కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంతరెడ్డి, మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి, ఎస్టీ, ఎస్సీ మండల అధ్యక్షులు సజ్జన్, నాగరాజు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ళ వెంకన్న, కొంగరి ఉమేష్, బోనగిరి యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అతిథి భోజనం

దేవరుప్పుల: నిరుపేదలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ పాఠశాలలకు దాతల దాతృత్వంతో ఆదరణ పెరిగి ప్రత్యేక కార్యక్రమాలను పురస్కరించుకుని అతిథి భోజనాలు పెట్టడం ప్రత్యేకతను సంతరించుకుంది. శుక్రవారం మాధాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నీల లక్ష్మి, ఆమె కుమార్తె, అల్లుల్లు తమ కుటుంబ సభ్యులైన యాదగిరి, సుమన్‌ల జ్ఞాపకార్థం ప్రత్యేక భోజనం ఏర్పాటు చేశారు. హెచ్‌ఎంలు రమేష్, నల్ల లలిత, ఉపాధ్యాయులు ఉన్నారు.


గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పాలకుర్తి టౌన్: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు కమ్మగాని యాకన్న వృత్తిలో భాగంగా శుక్రవారం తాటి చెట్టు ఎక్కుతుండగా కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

'బాధితులకు అండగా పార్టీ నిలుస్తుంది'

దేవరుప్పుల: ప్రతిపక్షంలో ఉన్నా ఉద్యమనేపథ్యం కలిగిన బీఆర్‌ఎస్ బాధితులకు అండగా నిలుస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం కడవెండిలో మృతిచెందిన బొందుగుల కొండయ్య, అనారోగ్యంపాలైన క్షతగాత్రులు కాశబోయిన యాదయ్య(నగేష్), గుముడవెల్లి సోమేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

పుస్తకాలు.. విజ్ఞాన గనులు



ఫ్లకార్డుల ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్మెట: అక్షర జ్యోతులు వెలిగించే విజ్ఞాన గనులు పుస్తకాలని హెచ్‌ఎం నీలం వేణు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో కలిసి శుక్రవారం ప్రత్యేక గదిలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడారు. మంచి పుస్తకాలు మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని, జ్ఞానాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి సోపానాలని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన కాంతి ఫౌండేషన్ వారు అందించిన పుస్తకాలతో బాలసాహిత్య పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రముఖుల సూక్తులను, పుస్తక విలువలను తెలిపే ఫ్లకార్డులను విద్యార్థులు, సహోపాధ్యాయులతో కలిసి ప్రదర్శించారు. ఉపాధ్యాయులు త్రిపురారి పద్మ, అనందాసు రాధాకృష్ణ, నిమ్మ వాసుదేవ రెడ్డి, కల్పన, అంజనేయా చారి, కనకయ్య, రాజ్యలక్ష్మి, వేణుమాధవ్, అంజనేయులు, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



పెంటయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న కుమారుడు గోపాల్‌రావు

జనగామ రూరల్: కార్మిక ఉద్యమ నేత ఆకుల పెంటయ్య స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఆకుల పెంటయ్య వర్ధంతి సభను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రేయిన్ మార్కెట్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా పెంటయ్య కుమారుడు మాజీ కౌన్సిలర్ వేణుగోపాలరావు, హమాలీ యూనియన్ అధ్యక్షుడు గుండెల్లి రాజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బూడిది గోపి, ఎండీ దస్తగిరి చందు నాయక్, ఎండీ అజారుద్దీన్, రమావత్ మీత్య నాయక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్య ఆశయాలను కొనసాగించాలి

పెంటయ్య ఆశయాలను కొనసాగించాలి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డి అన్నారు. పెంటయ్య వర్ధంతి సందర్భంగా హమాలీ సంఘం నాయకులు, షాప్స్ అండ్ గ్రీన్ మార్కెట్ హమాలీ యూనియన్ నాయకులు ఆకుల పెంటయ్య స్మారక భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మోటీ శ్రీశైలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడారు. సమావేశంలో సోమయ్య, చామకూర యాకూబ్, దాయ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే లక్ష్యసాధన అనివార్యం

దేవరుప్పుల: కూలీల సంక్షేమం కోసం కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం నిబంధనలతో సిబ్బంది విధులు నిర్వర్తిస్తే లక్ష్యసాధన అనివార్యమని అదనపు డీఆర్‌డీఓ, ప్రైసైడింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె. లక్ష్మీనారాయణ అధ్యక్షతన 16వ విడత ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరం నిర్వహించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి సంధ్య, ఏపీఓ ప్రణయ్‌గౌడ్, క్వాలిటీ కంట్రోల్ అధికారి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.